6. ఏ కారణములు తెలుపకుండనే ఏదేని లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు లేదా ఏదేని టెండరును పూర్తి లేదా పాక్షికంగా అంగీకరించుటకు చీఫ్ ఇంజనీర్, ఏ. పి. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాదుకు అధికారం గలదు.

7. ఒకవేళ టెండరు అందుకోబడు తేదీ అసాధారణ సెలవు దినమైనచో, టెండర్లు ఆ పైరువటి పని దినమున సా. 3 గం. వరకు అందుకొనబడి అదే రోజున సా. 3.30 గం. కు తెరువబడును.

8. టెండరుదారులు తమ టెండర్లతోపాటు అదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికేటును దాఖలుపర్చవలెను.

9. ఎవరి టెండరైతే అంగీకరించబడెనో, సదరు టెండరుదారుడు ఈ క్రింది సంతకందారునిచే నిర్మించబడిన లేదీన అందరికి వ్రాతమూలకంగా సమాచారం పంపినట్లు ఈ ఆఫీసుకు హాజరుకావలెను. అలా హాజరు కాని పక్షంలో ధరావతు సొమ్ము కోల్పోవుదురు.

(సం) జె. వి. ప్రసాద్,
చీఫ్ ఇంజనీర్.

DIPR. No. 283/C3/Ad.II/82

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. వైశాఖ బ. ద్వాదశి: గురువారం

1982 వ సం. మే 20, గురువారం, ద్వాదశి : సా. 7.35, రేప. ఉ. 8.13. వ: 8.52 ల 10.23 వరకు

1982 వ సం. మే 21, శుక్రవారం, త్రయోదశి : సా. 4.52, అస్వి : సా. 6.16, వర్జ్యం : వ. 2.35 ల 4.04 వరకు. రా. 2.54 ల 4.25 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. వైశాఖ బ. ద్వాదశి : గురువారం

మళ్లీ బస్సు చార్జీల పెంపు

రాష్ట్రంలో బస్సు చార్జీలను మరల పెంచాలని ప్రభుత్వం తలపెట్టింది. ఆ పెంపు ఆర్. టి. సి. బస్సులకీ, ప్రైవేటు బస్సులకి కూడా వర్తిస్తుంది. ఆర్డినరీ బస్సులకు కిలోమీటరుకు 8 పైసల నుంచి 11 పైసలు, ఎక్స్‌ప్రెస్ బస్సులకు కిలోమీటరుకు 10 పైసల నుంచి 13 పైసలు, డీలక్స్ సర్వీసులకు 12 నుంచి 15 పైసలు-అంటే కిలోమీటరుకు అదనంగా 3 పైసల పంతున వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సిటీబస్సులలో ప్రయాణం చేసేవారు 30 పైసలకు మారుగా 40 పైసలు కనీస చార్జీ చెల్లించాలి. ప్రతి రెండు కిలోమీటర్ల స్టేజికి పది పైసలకు మారుగా ఇరవై పైసలు చెల్లించవలసి ఉంటుంది. ఆర్. టి. సి.కి పేరుకు పోయిన నష్టాలను భర్తీ చెయ్యడానికి చార్జీల పెంపును తలపెట్టినట్లు కనిపిస్తున్నది. దేశంలో అన్ని రకాల ధరలు పెరుగుతున్నందున బస్సు చార్జీలు పెరగడంలో ఆశ్చర్యంలేదు. కొంతవరకు పెరగక తప్పదనే అన వచ్చు. కాని ఈ చార్జీలు ఇప్పటికే చాలా ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల ఆర్. టి. సి.కి నష్టాలు కలగడానికి గల కారణాలు తెలుసికొని, ఆ లోపాలను సరిదిద్దుకొని, అవసరమైతే చార్జీలు పెంచ డానికి పూనుకోవాలి. చార్జీల పెంపకాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకిం చడం సహజమే. అయితే సిబ్బంది నాయకులు కొన్ని ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఇటీవల ప్రైవేట్ బస్సుల నిర్వహణ అధికమై పోయిందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ సిబ్బంది సంఘం నాయకులు అంటున్నారు. దినికితోడు డీసెల్ ఆయిలపై ఎక్సైజ్ సుంకం అధికం కావడం, పొరుగు రాష్ట్రాలలో కన్నా వాహనాల పన్ను అధికంగా ఉండడం కూడా నష్టాలకు కారణాలుగా వారు పేర్కొంటున్నారు. ఈ విషయాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించవలసి ఉంది. ప్రైవేటు బస్సులు అధికమై పోయా యన్నది నిర్వివాదమైన విషయం. విజయవాడ, హైదరాబాదు లలో వీటి విషయం అందరికీ తెలుసు. కాని ఎందువల్లనో అధి కారులు పట్టించుకొనడంలేదు. ఆర్. టి. సి. బస్సులకన్నా తక్కువ చార్జీతో, సుఖంగా ప్రయాణం చేసే వీలును ప్రైవేటు బస్సులవారు కలుగజేస్తున్నారు. హైదరాబాదునుంచి చాలా ఊళ్లకు ప్రైవేటు బస్సులు నడుస్తున్నాయి. వీటిని అరికట్టితే ఆర్. టి. సి.కి ఎంతో ఆదాయం రాగలదు.

మరో విషయం కూడా ఉంది. ఆర్. టి. సి.లో విడిభాగాల కొనుగోలులో దుబారా, మాయ జరుగుతోందని ఆ సంస్థలో పని చేసేవారే అంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసి ఉంది. బస్సు సిబ్బంది అక్రమ వసూళ్లను కూడా నిల్పివేయ గలగాలి.

మామూలు బస్సుల పరిస్థితి ఇలా ఉంటే సిటీ బస్సుల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఎప్పుడూ ఎవరికీ కావాలనుకున్న బస్సు రాదు. పొరపాటుగా వచ్చినా అది ఆగదు. ఆగినా ఎక్కలేము. ఇక ఆఫీసు వేళలలో అయితే చెప్పనే అక్కరలేదు. ఏ రూటులోనూ తగినన్ని బస్సులు లేవు. ఆఫీసు సమయాలలో-ఉదయం, సాయం కాలం-కొన్ని ప్రత్యేక బస్సులను ఎందుకు నడపరో అర్థంకాదు. బస్సులు వేళలను పాటించవు. అరగంటసేపు చూసినా ఒక్క బస్సు రాదు. అప్పుడు ఒకేసారి మూడు, నాలుగు బస్సులు ఒకే నెంబరువి వస్తాయి. వీటిని అదుపులో పెట్టే ఆలోచన ఉండదేమో. ఇలాంటి బస్సులలో ఇప్పటికే కనీస చార్జి 30 పైసలు ఉంది. దీనిని మరో పది పైసలు పెంచడమే కాకుండా అదనంగా ప్రతి రెండు కిలో మీటరులకు పదిపైసలు పంతున అధికంగా చెల్లించవలసి ఉంటుంది. ఇది పౌరులకు తలకుమించిన భారం అవుతుందనడంలో సందేహం లేదు. రాష్ట్రంలో రైలు మార్గాలు చాలా తక్కువ కావడం వల్ల బస్సు ప్రయాణాలు అధికంగా జరుగుతున్నాయి. సామాన్యులు ప్రయాణం చేసే వాహనాలు కాబట్టి బస్సు చార్జీలను పెంచడంలో ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆర్. టి. సి.లోని లోపాలను సరిదిద్దడానికి సిబ్బందినుంచి సలహాలను కోరడంకూడా జరగాలి. లోపాలను సరిచేసికొనకుండా ఖర్చు పెరిగినప్పుడెల్లా చార్జీలను పెంచుకుంటూ పోవడం భావ్యం కాదు.

మరువరాని, మరువలని మహా నాయకుడు ప్రకాశం

శ్రీ భవనం వెంకట్రాం
ముఖ్యమంత్రి

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారు ఒక వ్యక్తి కాదు, ఆంధ్ర రాజకీయ ప్రజా జీవనంలో ఆయన ఒక మహా సంస్థ. త్యాగానికి, సేవాగుణానికి, సాహసానికి, నిర్భయత్వానికి, నిరాడంబరతకు, నిర్మలత్వానికి ప్రతీక ప్రకాశంగారు. ఆలోచనలోనూ, ఆచరణలోనూ ఏకత్వాన్ని సాధించుకున్న కార్యాచరణశీలి. రాజకీయాలలో పరిణత చెందిన మేధావి. పిండైన విగ్రహం, గంభీరమైన అందమైన రూపు, రాజకీయాకాశంలో మధ్యం దిన మార్తాండుడుగా, విప్లవ కిశోరంగా వెలుగొంది, ఆన జీవితంలోనికి నన్ని హితంగా, ఆత్మీయంగా పెనవేసుకుపోయిన విజయైన ప్రజానాయకుడు, ప్రజానేత ఆంధ్ర కేసరి.

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు ప్రకాశంగారు బాల్యం నుంచీ ప్రముఖులే. చిన్నప్పటినుంచీ ధైర్య సాహసాలు ఆయన సొమ్ము. ఉగ్గుపాలతోనే అవి ఆయనకు అలవడ్డాయి. జీవితంవడ్డించినవిస్తరి కాదని చిన్నప్పుడే ఆయన తెలుసుకున్నాడు. సమస్యల నుడిగుండాలను దాటుకుంటూ, బ్రతుకు బాటలో పరుచుకుని ఉన్న బాధల వంటకాలని త్రొక్కుకుంటూ నడవవలసి వచ్చింది. అప్పుడేఆయనకు బాధలు భరించే మానం, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం,సాహసం అలవడ్డాయి. జీవితం వేర్చిన అనుభవాల నుంచి నేర్చుకున్న దానితో తన భవిష్యత్తుకు రూపు రేఖలు దిద్దుకోవడం అప్పుడే ప్రారంభమైంది. తొలినాటి ధైర్యంలోంచే సాహసశౌర్యాలు, తలవంచని పౌరుషపు లక్షణాలు మొగ్గ తొడిగి, పుష్పించి పరిమళించాయి.

ప్రకాశంగారి పేరు తలచుకోగానే ఆయన ధైర్య సాహసాలు, త్యాగం స్ఫురణకు వస్తాయి. మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉన్న తన న్యాయవాద వృత్తిని గాంధీజీ పిలుపుతో — తృణప్రాయంగా త్యజించడంలోనూ, బ్రిటిష్ సైనికుల తుపాకుల నవాళ్లను ఖాతరు చెయ్యకుండా, వారి తుపాకులకు ఎదురుగుండ్లు చూపించి ప్రతి సవాలు చెయ్యడంలోనూ ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలు అద్వితీయం. అందుచేతనే ఆయన తెలుగు గడ్డమీద ప్రభవించిన వీర కిశోరం అయినాడు. తెలుగు ప్రజలు ఆయనను "ఆంధ్ర కేసరి" అన్నారు. పదవి వల్ల బిరుదులు, సన్మానాలు ఆయనకు రాలేదు. చేతల వల్ల వచ్చాయి. అందుకే ఆయన పదవిలో ఉన్నా, లేకపోయినా, జీవించి ఉన్నా, లేక పోయినా ఆంధ్రకేసరిగానే ఈనాటికీ గుర్తుండిపోయారు. అసలు పేరుకన్నా ఈ పేరులోనే ఆయన ప్రసిద్ధుడు, స్మరణీయుడు అయ్యారు.

లక్షలకు లక్షలు సంపాదించినదంతా ప్రజాసేవయోగం కోసం ఖర్చు పెట్టి, చివరి రోజులలో కోట్లాది పేద భారతీయులలో ఒకడుగా, నిరుపేదగా మరణించారు. స్వార్థం కోసం ఆయన చూసుకోలేదనడానికి, తన కుటుంబ సభ్యుల క్షేమం కోసం ఆయన ఆలోచించలేదనడానికి ఇంత కన్నా నిదర్శనం ఏమి ఉంది? తొలినాటి మంచి వ్యక్తి అభివృద్ధి కన్నా జాతి అభివృద్ధి మిన్నగా తలచుకుని, త్యాగమే తన మార్గంగా చేసుకుని జీవితం గడిపారు.

ప్రకాశంగారు ముమ్మూర్తులా తెలుగు జాతిని పుణికి పుచ్చుకున్న తెలుగునాయకుడు. దేశ స్వాతంత్ర్యపోరాటంలో మూడు కోట్ల తెలుగు ప్రజల నాయకుడుగా తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలనుఇనుమడింపజేసిన మహానుభావుడు.

తెలుగు వారి కిప్రత్యేక రాష్ట్రం సాధింపడంలో ప్రకాశంగారు చేసిన కృషి, కేంద్ర నాయకులతో చేసినవాదనలు ఈనాటివారికి తెలియకపోవచ్చు. ప్రజా సేవలో సంబంధం లేనివారికి ప్రకాశం మహోన్నత వ్యక్తిత్వం, త్యాగనిరతి కనిపించకపోవచ్చు. ఆయన కేవలం ఒక నాయకుడుగా మాత్రమేకనిపించ వచ్చు. అదువల్ల ప్రకాశం గారి గొప్ప తనానికి, ప్రతిభకు లోపమేమీ రాదు. గుర్తింపుల కోసం కాకుండా, దేశంకోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసింది నిజం. పదవుల కోసం తన వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని కించ పరచుకునే స్థాయికి దిగజారకుండా నిండుగా, నిజమైనదేశ భక్తుడుగా, అచ్చమైన నాయకుడుగా జీవించారనేదినిజం. తెలుగు జాతిఆయనను మరచిపోలేదు. ఎన్నటికీ మరచిపోదు.

ప్రకాశంగారి దూర దృష్టికి చక్కని తార్కాణం ఆంధ్రరాష్ట్రానికి కర్నూలును రాజధానిగా నిర్ణయించడం, కర్నూలుతాత్కాలిక రాజధాని మాత్రమేననీ, మూడేళ్లలో విశాలాంధ్ర ఏర్పడే హైదరాబాద్ శాశ్వత రాజధాని అయ్యేవరకుఇది మజిలీమాత్రమే ననీ, ఆయన చెప్పారు. ఆయన వాక్కు అక్షరాల నిజమైంది.

ప్రకాశంగారు పూర్తిగా గాంధేయవాది. కొన్ని సందర్భాలలో గాంధీజీతో విబేదాలు వచ్చినప్పటికే ఆయన సిద్ధాంతాలకు నిర్మాణ కార్యక్రమానికి క్రియారూపం ఇచ్చిన మహామనీషి ప్రకాశంగారు. 1954లో సమిష్టి మద్రాసు రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రకాశంగారు ప్రారంభించిన ఫిర్కా డెవెలప్‌మెంట్‌స్కీం నేటి పంచాయతీరాజుకు పునాది. ప్రజలకు, రైతులకు మధ్యదళారులను తొలగించి ఈ ఉభయులకు ప్రయోజనం కలిగించేందుకు ఆయన వినియోగదారుల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను నెలకొల్పారు. 37—38లో రాజాజీ మంత్రి వర్గంలో రెవెన్యూ మంత్రిగా జమీందారీ రద్దుకు అంకురార్పణ చేశారు. ఆంధ్ర రాష్ట్రం తొలి ముఖ్య మంత్రిగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ప్రకాశం బరాజ నిర్మాణానికి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపనకు కారకులు.

ప్రకాశంగారిది ఎంతో ఆకర్షణగల గంభీరమైన స్వరూపం. ఆయనను వ్యతిరేకించే వారు సైతం ఆయనను చూడగానే మాట వచ్చేది కాదు.

అయితే ప్రకాశంగారిలో లోపాలు లేవని చెప్పలేము కాని నేటి నాయకులతో పోలిస్తే ఆయన లోపాలను లోపాలుగా చెప్ప వీలులేదు. అదీ గాక ఆయన చేసిన మహత్తర త్యాగాల వల్ల ప్రజలు ఆయన లోపాలను ఎంచలేదు.

తెలుగుజాతి ఆదర్శాలకు రూపు కట్టిన ఉజ్జ్వలమూర్తి, తెలుగుజాతీయతకు ప్రతీక, నవ్య ఆంధ్రప్రదేశ్ పితయైన ప్రకాశంగారి నిర్దిష్టత, నిస్వార్థ త్యాగ శీలం ఈనాడు మనదేశ ప్రజలు అలవరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకాశంగారు ఆశించిన గ్రామ స్వరాజ్య స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తోంది. ఆయన ఆశంకు ఆశయాలకు రూప కల్పన చేయడానికి వీలుగా మనం ఈ రోజు ప్రకాశంగారి ప్రజాసేవకు పునరంకితమవుదాం. ఇదే ఆ త్యాగమూర్తికిమనం సమర్పించగల నిజమైన శ్రద్ధాంజలి.

నరాల చికిత్సలో కొత్త పద్ధతి

నరాలకు దెబ్బ తగిలినపుడు వాటికి మంచి చికిత్స చేసేందుకై సోవియట్ వైద్య శాస్త్ర వేత్తలు సరికొత్త పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇది దేశమంతటా విస్తృత వ్యాప్తిని సంతరించుకున్నది కూడా.

నరం దెబ్బ తినడంతో దానికి కనెం బంధించిన కండరాలు బలహీనపడడం, కంటి చూపు, శ్రవణ శక్తి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి. ఒక్కోసారి మనిషి అపిటి వాడవుతాడు. ఈ రుగ్మతల నివారణకై వైద్యులు మామూలుగా చేసే పని దెబ్బతిన్న నరాలను కలపడం. ఇలా దెబ్బతిన్న నరాలను కలిపి కుట్టేందుకు తొలి ప్రయత్నం 13 వ శతాబ్దంలోనే జరిగింది. అయితే అది జయప్రదం కాలేదు. ఈ ప్రయత్నం జరిగిన శస్త్ర చికిత్సకుడు ఇటలీకి చెందిన సాలిసెట్టి. 1833 లోనే రష్యా శస్త్రచికిత్సావేత్త ఐ. బుయాల్‌స్కీ కనిపెట్టిన పద్ధతినే యీనాటికీ డాక్టర్లు అనుసరిస్తున్నారు. అయితే శస్త్ర చికిత్సా విధానం చాల సంక్లిష్టమయినదే గాక, ఎల్లప్పుడూ జయప్రదమవుతుందని చెప్పజాలం కూడ. లెనిన్ బహుమాన విజేతలు ఆచార్య ఎస్. ఖిత్రోవ్, ఆయన సహాయకుడు ఎ. లెగోషిన్ దెబ్బతిన్న నరాలను ఒక దానితో ఒకటి కుట్టేదానికి బదులు దానిని ఆవసరమైన దిశలో పెరిగేందుకు దోహదంచేసే పద్ధతిని చేపట్టారు. వెన్ను పాముకు అతి సమీపంలో అంతమయ్యే యీ దెబ్బతిన్న నరాన్ని దానికి అందుబాటులో నున్న ధమనిలో కోత వేసి అందులోకి ప్రవేశపెడతారు. (ధమనులు గుండెనుండి మంచి రక్తాన్ని శరీర భాగాలకు తీసుకెళ్లేవి) ప్రాణవాయువు సమృద్ధిగా లభించే యీ ధమనిలో, బలవర్ధక పదార్థాలతోడ్పాటు వల్ల యీ దెబ్బతిన్న నరం పడివడిగా పెరగనారంభిస్తుంది. అది కుంటుపడ్డ కండరాలలోకి స్వతంత్రంగా విస్తరిస్తుంది. సాంప్రదాయక విధానంలో కుట్టు వేసిన నరం కంటే ఆరు రెట్ల వేగంతో ధమనిలో ప్రవేశపెట్టబడ్డ నరం పెరుగుతుంది. ధమనిలో నరాన్ని ప్రవేశ పెట్టే చోట రక్తపు గూళ్లు ఏర్పడవు. అంచాత దెబ్బతిన్న నరాల్లో కూడా రక్త ప్రవాహ శక్తి మరింత పెరుగుతుందే గాని, తరగదు.

ఈ చికిత్స కాలం ఆరు మొదలు ఎనిమిది వారాల దాకా ఉంటుంది. సాధ్యమే యీ శస్త్ర చికిత్సయందలి విశిష్టత.ప్రాణీణతగల ఏ శస్త్రచికిత్సకుడైనా యీ చికిత్సను జయప్రదంగా చేయవచ్చు.

ఉబ్బసానికి ప్రకృతి చికిత్స

ఒక ఉప్పు గనిలోపలికి 300మీటర్ల లోతుకు వెళ్ల గలిగితే ఏ మందులూ లేకుండానే ఉబ్బసాన్ని నయం చేయవచ్చు. ఇదే విధంగా ఒక గుహలో 25—30 గంటలు నిద్రించే ఉబ్బసం రోగులు, వివిధ రకాల అలర్జీలతో బాధపడే వారు తమ బాధలనుండి చాలవరకు విముక్తులు కావచ్చునని సోవియట్ వైద్య శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. సోవియట్ శాస్త్రజ్ఞులు అసాధారణమయిన యీ చికిత్సా కేంద్రాలపై పరిశోధనలు జరిపి వాటిని తగు విధంగా రూపుదిద్దారు.

పొటాషియం ఉప్పు గనులలో పని చేసే గని పనివారు ఉబ్బసం వ్యాధికి గురికారని డాక్టర్లు ముందుగా గమనించ గలిగారు. అలాగే త్రవ్వకం పని అపివేసిన గనులలో విజృంభమయిన రోగ నివారిక, సూక్ష్మ వాతావరణం వుంటుందని వారు ఆచరణాత్మకంగా రుజువు చేశారు. అక్కడి ఉష్ణోగ్రత ఆర్ద్రత స్థిరంగా వుంటాయి. అంతే గాక శరీరంలో బాధలను రేకెత్తించే అలర్జీ కారకాలు అక్కడ వుండవు. అలాగే చికాకు కలిగించే శబ్ద కాలుష్యం కూడా అక్కడ వుండదు. అట్టి నీరస నిశ్శబ్ద వాతావరణం ప్రశాంతతను సమకూరుస్తుంది. ఈ విధంగా స్పిరియో థెరపి (గుహా వైద్యం) తలెత్తింది.

ఈ పరిశోధనలకు నాయకత్వం వహిస్తున్న పెర్మ్ వైద్య కళాశాల ఆచార్యులు ఏ. తుయస్ ఈ స్పిరియోథెరపి అతీత శక్తుల మయం కాదని, కొన్ని శతాబ్దాల క్రితం కూడా ప్రాచీన వైద్య శాస్త్ర వేత్తలు తమ రోగులకు ఇదే విధమయిన చికిత్సాపద్ధతులను సూచించే వారని ఆయన చెప్పారు. ఈ చికిత్సా విధానంపై ఆధారపడిన తొలి వైద్య శాల సోవియట్ యూనియన్‌లో పదేళ్ల క్రితం ఏర్పడింది. ఈ ప్రయోగం బాగా జయప్రదమయింది కూడా. నాలుగేళ్ల క్రితం ఉరల్ పర్వతాల్లో యిలాంటి చికిత్సాలయం మరొకటి ఏర్పడింది. సోవియట్ దేశం నలుమూలల నుండి యిక్కడికి రోగులు వస్తున్నారు. వారికయే ఖర్చునంతానో ఎక్కువ భాగమో ప్రభుత్వమే భరిస్తుందని వేరే చెప్పబనిలేదు.

ఫస్టియర్ పరీక్షకు సెకండియర్ పేపర్

ఆర్యా, మన రాష్ట్రంలో విద్యావిధానం అనేక రకాలుగావుంది. అందునా పరీక్షల విషయంలో దీని గురించి చెప్ప నవసరములేదు. దీనికి కారణం ఒక్క విద్యార్థులేకాదు ఉపాధ్యాయులు, అధికారులు కూడా కారకులే.

ఏప్రిల్13వతేదీన"జూనియర్ఇంటర్ మీడియట్" సి. ఇ. సి. విద్యార్థులకు "సివిక్స్" పరీక్ష జరిగినది. ఆ పరీక్ష ప్రశ్న పత్రములోని ప్రశ్నలన్నీ మొదటి సంవత్సరములోని సిలబస్ కావు. కొన్ని ప్రశ్నలు సెకండియర్ సిలబస్ మండి ఇవ్వబడినవి. అవి ప్రశ్నపత్రములో "పార్ట్ ఎ'లో ప్రశ్న నెం—4' "పార్టి—బి'లో 12వ ప్రశ్నలోని 'జి' 13వ ప్రశ్నలోని 'పి'.

జూనియర్ ఇంటర్‌కు పరీక్ష పెడుతూ సీనియర్ ఇంటర్ ప్రశ్నలిచ్చే ఆ ప్రొఫెసర్లు ఎటువంటి ప్రొఫెసర్లు అనుకోవాలి?(కొచ్చిన్ పేపర్ ఇచ్చేవారు)మన విద్యావిధానం ఎలా వుందని వూహించాలి? అనలు కొచ్చిన్ పేపర్ ఇచ్చే వారు టెక్స్ట్‌బుక్ చూసి ఇస్తారా! లేక ఏదో ఒకటని ఇస్తారా!??

—పి.హెచ్. హరిప్రసాద్, తాళ్లూరు.

హాస్యస్పదము

మహాశయా! ప్రకృతము వ్యోతి శాస్త్రములు వాస్తు గ్రంథములు గ్రంథ కర్తలు అద్దమును బోర్లేసి చూచి ముఖ మగు పడినట్లు గ్రంథముల రచించినారు. ఇది పాండిత్య బలము శాస్త్ర బలము గాదు. వాటిని చూచిన పండితులు ప్రజలకు మేలు చేయలేక పోయినారు. చూడ తగినట్లు చూచిన జ్యోతి వెలుగులో ముఖ మగుపడును. దేశ భవిష్యత్తే కాదు చరాచరముగు పడును. శంకుంతలాదేవి గారు బోర్లేసిన శాస్త్రములచూచి పరిశోధించువారు లేక తోస్యము లేదన్నది. వారి మాట విని తమరుశాస్త్రము మృస్యాన్నదమన్నారు. నేను త్యోన్యము అపహాస్యము వాడనె అంటూ వుండినానేగాని శాస్త్రమునకు ప్రాణమున్నదని ఒకటి లేదని మరొకటి నాలో పాట్లాడుతున్నపుడు దైవికముగా మానవునివుణ్యము లగ్న పంచమనవను స్థానాధిపతులలో ఉన్నదని తెలిసినది. జాతకముల పరిశోధించిన ఆ మార్గము చక్కని త్రోవయైనది. ఇక ఈ త్రోవ అంటంబాంబు వేసినను పగులదు. సక్క ద్రాక్షగుత్తులకై ఎగిరి అందక ఈర్ష్యతో ద్రాక్ష పుల్లగున్న దన్నట్లు తన కందక జ్యోతిషము లేదు ఆ హాస్యాస్పదమన్నవి శకుంతలాదేవిగారు.ఆమె అన్నదని తమరన్నారు. దేవుడు ఉన్నాడని కొందరు, లేదని కొందరు అన్నట్లు, ఈ శాస్త్ర శక్తి అందని వారులేదంటూ వున్నారు. దీనికి కారణం ప్రమాణ గ్రంథముల పొరపాటు. ప్రమాణ గ్రంథములు చేజిక్కక వీరు గమనించలేక వరాహమిహిరాది పండితులు పొరాణిక జ్యోస్యమును నమ్ముకొని దెబ్బతిన్నారు. అగ్రంథముల పొరపాటేగాని శాస్త్రము పొరపాటు పడలేదు. హాస్యాస్పదము గాదు.

మన దేశ భవిష్యత్తేగాదు చరాచరము యొక్క భవిష్యత్తే తెలుప గలదు.

—శ్రీరాఘవేంద్ర జ్యోతిష పరిశోధనాలయము, టి. ఎస్. సి. వెంకట వరదాచార్యులు, అమ్మవారిశాలవీధి, తాడిపత్రి. (అనంతపురం)

విజ్ఞప్తి

ఆర్యా! నరసాపురం, పాలకొల్లు, భీమవరం నుంచి డైరెక్టుగా ఢిల్లీ, బొంబాయి లకు రిజర్వేషన్ సౌకర్యం వున్నది. కాని విజయవాడ నుంచి ఆ రైళ్లకు కనెక్షను రైలు లేనందున రాత్రంత విజయవాడలో వుండవలసి వస్తుంది. ప్రయాణికులకు అసౌకర్యం కలుగుచున్నది. విజయవాడ ఉ.6గంటలకు చేరులాగున నర్సాపురం—విజయవాడకు క్రొత్త రైలు వేయవలసినదిగా రైల్వే అధికారులను కోరుచున్నాను. క్రొత్త రైలు వేయుటకు ప్రస్తుతం వీలు కానిచో, ప్రస్తుతం నడుస్తున్న నెం.496 నర్సాపురం — విజయవాడ పాసింజర్ రైలుని, నర్సాపురం నుంచి రాత్రి 11 గంటకు బయలు దేరేటట్లు టైములు మారుస్తే, అది ఉ 5—6 గం. మధ్య విజయవాడ చేరగలదు. అచ్చట నుంచి బొంబై, ఢిల్లీ వైపు వెళ్లే వార్కి సౌకర్యం కలుగుచేగాక, విజయవాడ వెళ్లె వార్కి కూడా చాలా సౌకర్యం కలుగుతుంది. ప్రస్తుతం బండ్ల టైము ప్రకారం భీమవరం నుంచి విజయవాడ వైపు రా.8.30 తర్వాత తె. 3 గం.వరకు ఏ రైలు లేదు.

—కె. మహేంద్రకుమార్‌జైన్, (ప్రెసిడెంట్: శ్రీ పార్శ్వనాథ్ జైన్ సేవా మండల్) భీమవరం—1.

మార్కులు తెలుపాలి!

ఆర్యా, నేను ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని టైపురైటింగ్ తెలుగు గ్రేడ్ (లోయర్) పాస్ అయినాను. నేను నెల్లూరు జిల్లా గూడూరు తాలూకాలో ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ మారుతి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా పరీక్షలు వ్రాసి పాసయినాను. ఫిబ్రవరి 1981లో 44179 అనే రిజిస్టరు నెంబరుతో పాస్ అయినా మార్కులిస్ట్ మాత్రం ఇంతవరకూ రాలేదు.

వయ్యిడ్ గౌస్ భాషా, సీనియర్ ఇంటర్ పాస్.ఇ. సి. నెం.311. ఎస్. కె.ఆర్. గవర్నమెంటు కళాశాల,గూడూరు (నెల్లూరు)

పాట్నా పరిచయాలు

శ్రీ పండ్రంగి రాజేశ్వరరావు

(గతసంచిక తరువాయి)

భర్చుకు వెనుదీయక అపురూపమైన కళాఖండాలను సేకరించారు. సంగీతం చిత్రలేఖనం అంటే విపరీతమైన మోజు. ఇద్దరము తరుచు కలుసుకుని ప్రపంచ సంస్కృతిని చరిత్రను సాంఘిక పరిణామాలను చర్చించే వారము. మాతో చారిత్రకాధ్యాపకులైన తారాపోరెవాలె అనే పార్సీ కూడా కలసే వారు. తాము హీబ్రూ ప్రార్థనాశ్లోకాలు చదివి నన్ను సంస్కృత శ్లోకాలు పల్లింప చేసే వారు. "మన యిద్దరి సాన్నిహిత్యానికి కారణం మీరు భారతీయ బ్రాహ్మణులు నేను పాలస్తీనా బ్రాహ్మణుడను" అని ఒక నాడు అన్నారు. ఈయన బ్రతికివుంటే ఇజ్రాయిల్ దేశం వెళ్లి స్థిరపడేవారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాకు రైలులో ఇటలీ నుంచి పారిపోయి వచ్చిన ఒక యూదు కలిశాడు. అదృష్టవశాత్తు బొంబాయి షేరు మార్కెటులో బాగా గడిస్తూ వచ్చిన లాభంలో పగం డాక్టరు వెయిజమెన్ అధ్వర్యములో పాలస్తీనాలో సాంతరాజ్యాన్ని స్థాపించడానికి ఏర్పడిన జియోనిస్టు సంస్థకు పంపుచున్నట్లు చెప్పారు. జాత్యభిమానం అట్లా వుంటుంది.

శ్రీ కాశీప్రసాద్ జయిస్వాల్ బిహార్ చరిత్రకు వేత్త " నా అమూలం విశ్వితే కించన్ నా అనపేక్షితం పుత్యతే" అనే మల్లినాథమూర్తి సూక్తిని పూర్తిగా పాటించే వారు. నిరాడంబర వ్యక్తి కీర్తి కాంక్ష లేదు. పాండిత్యము అపారము. బారిష్టరుగా అదాయపు పన్నుకు సంబంధించిన కేసులు చేపట్టి బాగా సంపాదించే వారు. సంస్కృత పండితులు. ఇంగ్లండులో వుండగా విప్లవకారుడై నహారదయాల్‌కు మిత్రులుగా వున్నందున వీరికి కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవి రాలేదు. "హిందూ రాజ్యతంత్ర పరిణామము" సంబంధించిన వీరి గ్రంథము ప్రామాణికము మహాపండిత త్రిపిటకాచార్య రాహుల్ సంకృత్యాయన్‌తో కలసి కొన్నిపుద్గళధానము రచించారు. లిపిని, విడదీయుటలోను, శాసనాలకు తాత్పర్యంచెప్పటంలోను అందె వేసిన చెయ్యి. కలకత్తా విశ్వవిద్యాలయంలో టాగూరు పరిశోధకులుగా అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించారు.

వీరి కుమార్తెలో పెద్దామె సునీల కావ్య తీర్థ బిరుదాంకితులు. రెండో కుమార్తె ధర్మశీల బారిష్టరు. వారింటికి వెళ్లినప్పుడు తండ్రి ఆజ్ఞాను సారం నాకు పాదాభివందం చేయబోగా వయస్సులోను విజ్ఞానంలోను నాకంటే అధికులు అని నేను అభ్యంతరము చెపితే ఫర్వాలేదు. వాళ్ల నమస్కారాలు మీ వరలో వున్న విశ్వామిత్ర మహాఋషికి జ్ఞ అవుతాయని విశ్వామిత్రుడిని చాలమంది అపార్థంచేసుకుంటారని ఆయన ప్రపంచానికి విశ్వామిత్రుడు కావటమే కాక ప్రతిసృష్టి చేసే విజ్ఞాన వేత్త అని వ్యాఖ్యానించారు. తీరిక దొరికినపుడల్లా పాతనాణాలు తాళపత్ర గ్రంథాలు పరిశీలిస్తూ వుండేవారు. ఇటీవలనే వారి శతవార్షిక జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం తపాలా బిళ్లను విడుదల చేసింది.

పాట్నాకు పది మైళ్ల దూరంలో నేరా అనే గ్రామం వుంది. అచ్చట వున్న వారంతా మహమ్మదీయులు. అచట పుట్టిన వారంతా నవాబులవుతారనే ప్రతీతి. నిజానికి ఇమామ్‌సోదరులు (కాంగ్రెసు అధ్యక్షులై పాసన్ ఇమామ్ భారత ప్రభుత్వముకు న్యాయశాఖ సభ్యులైన సర్ అలీ ఇమామ్) సర్ సుల్తాను అహమ్మదు ప్రభృతులంతా ఆ వూరు వారే. వారందరి నడుమ సౌభ్రాతృత్వం సహకారమువుట్టి పడేవి.

ఆ రాష్ట్రంలో భూమ్యాదురసంస్థీయులది పై చెయ్యిగా వుండేది. ఆస్థి పాస్తులున్న వ్యవసాయకులు. తాము జన్మతః బ్రాహ్మణులైనా బ్రహ్మహత్య చేసిన శ్రీరామచంద్రుడు (రావణాసురుడు బ్రాహ్మణుడు) చేసిన యజ్ఞాన్ని వీళ్లు బహిష్కరించటం చేత పౌరోహిత్యాలు రద్దు అయాయి అంటారు. ఇట్లాగే గుజరాతులో ఆనవిల్ బ్రాహ్మలు (మురార్జీదేశాయి యీ సంఘానికి చెందిన వారే) కూడ కర్షకులే. లోగడ అంతా వున్నత కులస్థులమని చెప్పుకోవడానికి తాపత్రయపడితే నేడు అంతా విన్నకులస్థులుగా సమోదు కాబడానికి తహతహ పడుతున్నారు.

ప్రపుల్లరంజనదాసు ఆనే ప్రముఖ బారిష్టరు వుండేవారు. అడ్డిగా వచ్చే జీతం చాలక పదవికి రాజీనామాయిచ్చి ప్రాక్టీసు పెట్టారు. పెద్ద పెద్ద జమీందారులు క్లయింట్లు అవటం చేత వేలకు ముప్పది వేలు సంపాదించేవారు. దానధర్మాలకు పెట్టింది పేరు. అర్థించే వాళ్లందరికీ యిచ్చే వారు. తూర్పు బెంగాలులో అర్థికంగా చితికి పోయిన బంధువులందరికి నెల 1 కి సుమారు మూడువేల రూపాయలు మనియార్డర్లు చేసేవారు రామకృష్ణ మిషనుకు ప్రతి నెలా అంత మొత్తం య

[నిన్నటి సంచిక తరువాయి]

57

కొద్ది పేపట్లో జయసింగు అంతరంగికుడైన రాయసింగ్ కోడురాగా దిలేర్ ఖాన్ శిబిరం చేరాడు శివాజీ.

ఇన్నాళ్ళూ తమ గుండెల్లో నిద్రపోయిన శివాజీ పూర్తిగా నిరాయుధుడై తన శిబిరానికి రావడంచూసి దిలేర్ ఖాన్ ఉబ్బితబ్బిబ్బయినాడు.

తన శిబిరం నుండి శివాజీకి ఎదురు నడిచి సలామ్ చేశాడు.

"అస్సలామ్ అలేకుమ్ శివాజీ మహారాజ్ !" అన్నాడు ఎంతో వినయంగా వంగి.

"వాలేకుమ్ అస్సలామ్ !" అన్నాడు శివాజీ.

"తమవంటి వీరాధి వీరులు ఈ అల్పుని శిబిరానికి విచ్చేయడం నా అదృష్టం మహారాజ్ ! రండి ! దయచేయండి" అంటూ శివాజీని మిక్కిలి వినయ విధేయతలతో తన శిబిరం లోనికి కొంపోయాడు.

శివాజీ వచ్చిన పని ఏమిటో దిలేర్‌కు వివరించాడు రాయసింగ్.

"ఇంత మాత్రానికే ఈ సేవకుడున్న చోటికి రావాలా మహారాజ్ ? మీర్జారాజావారు కబురుచేసివుంటే రెక్కలు కట్టుకుని తమ సన్నిధిలో వ్రాలి ఉండేవాడిని" అన్నాడు దిలేర్ ఖాన్ చేతులుకట్టుకుని.

దిలేర్ ఖాన్ అడకువచూసి శివాజీ అప్రతిభుడైనాడు.

మొగల్ సర్దార్లలో ఇంతటి మర్యాదా, మంచితనమూ ఉండగలవని అతడు కలనైనా తలంచి ఎరుగడు.

"మహారాజ్ ! తమ సర్దార్ మురార్ బాజీ పరాక్రమం కళ్ళారా చూశాక తమపై ! తమ సర్దార్లపై, తమ సిపాయీలపై నా గౌరవం ఈ పురందర్ కొండంత పెరిగిపోయింది. వహ్వా ! అతన సాహసం ఈ జన్మకు మరచి పోలేను. ఏమి ధైర్యం ! ఏమి స్థైర్యం !" దిలేర్ ఖాన్ పరవశించాడు.

ఒక మొగల్ దళపతి తన సర్దారును వేనోళ్ళ పొగడటం విని శివాజీ శరీరం పులకించింది. అతని కళ్ళవెంట రెండు ఆశ్రుబిందువులు వెడలి గడ్డంలో కలిసిపోయాయి.

"మహారాజ్ !" అన్నాడు దిలేర్ ఖాన్ శివాజీ స్థితి చూసి.

శివాజీ దిలేర్ ఖాన్ రెండు చేతులూ సాదరంగా పట్టుకున్నాడు.

"ఖాన్ సాహెబ్ ! శత్రువుల ధైర్యసాహసాలను స్తుతించగల తమ్ము బోలిన ఉదారులను ఇంతవరకూ చూచి ఎరుగను. తమ సందర్శనం వల్ల నా జన్మ చరితార్థమైంది" అంటూ గాఢాలింగనం చేసుకున్నాడు.

"మహారాజ్ ! మన సమావేశానికి గుర్తుగా ఈ చిరుకానుకలను స్వీకరించండి." అంటూ మణులు తాపిన బాకును, ఓ ఖడ్గాన్నీ బహూకరించాడు దిలేర్ ఖాన్.

"ఖాన్ సాహెబ్ ! మొగల్ శిబిరంలో నేను నిరాయుధంగా ఉండవలసి వుంది" అన్నాడు శివాజీ.

"కాని మనం పరాయివారం కాము మహారాజ్ !" అంటూ ఖడ్గాన్ని తానే వ్యయంగా శివాజీకి ధరింపజేశాడు దిలేర్ ఖాన్.

ఆ తరువాత శివాజీతో కలిసి జయసింగు శిబిరానికి తరలాడు.

ఎంతో ఆత్మీయంగా మాట్లాడుకుంటూ తన శిబిరం వైపు వస్తున్న వారిద్దరినీ చూసి జయసింగు విజయగర్వంతో ఉప్పొంగిపోయాడు. వారిద్దర్నీ సాదరంగా తన శిబిరంలోనికి ఆహ్వానించాడు.

కొద్దిపేపట్లోనే సంధి సంప్రదింపులు ప్రారంభమైనాయి.

నీకేమంగానే తిరిగొస్తాను

రాయగడ్ దర్బారు మరాఠీసర్దార్లతో కిట కిట లాడిపోతూవుంది.

అందరిముఖాల్లోనూ ఏదో తెలియనిభీతి కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఇన్నాళ్ళు తమ చేతులమీదుగా పెంచిపోషించిన స్వరాజ్యం అనే తరుణవృక్షానికి అణిపేరు అనదగిన శివాజీమహారాజుకు ఏదో గొప్పకీడును శంకిస్తున్నాయి వారి మనస్సులు.

అందరిదృష్టీ గద్దెపైఉన్నాయి. కాని ఆ గద్దె ఖాళీగాఉంది.

శివాజీ ఇంకా తన మందిరంనుండి దర్బారులోనికి అడుగు పెట్టనేలేదు.

దర్బారు అంతా గుసగుసలతో నిండి నిబిడీకృతమైఉంది.

"రాజుగారి మనస్సుకు ఏడాది నుంచీ ప్రశాంతత కరువైంది."

"కాదూమరి ! ఎన్ని ఇబ్బందులు ! ఎన్ని ఇరకాటాలు ! గర్భశత్రులైన ఘోగలాయిలకు లొంగిపోయి పురందర్ సంధి చేసుకోవడంతోనే మొదలయ్యాయి ఈ కష్టాలన్నీ ! ఇరవై మూడు కోటలు వాళ్ళకప్పగించి పన్నెండు కోటలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది !"

"అంతమాత్రమేనా ? బీజపూర్ దండయాత్రలో ఇష్టంలేకపోయినా మొగలాయీలకు సాయం చేయవలసి వచ్చింది. అందునా అవలిపక్షంలో ఉన్న సవతి తమ్ముడు వ్యంకోజీతో పోరాడవలసి రావడం, పన్హాళా వంటి చిన్న దుర్గాన్ని కూడా వశపరచుకోలేక పోవడం నిజంగా ఎంత సిగ్గుచేటు !"

"ఇదంతా ఒక ఎత్తు. నేతాజీ పాల్కార్ వ్యవహారం ఒక ఎత్తు. ఇన్నేళ్ళూ కష్టసుఖాల్లో పాలు పంచుకున్న ఆ మహావీరుడికిదేం బుద్ధి ? చిన్న విషయంపై గిల్లి కజ్జా పెట్టుకొనిపోయి బీజాపూర్ సుల్తాన్ కొలువులో చేరాడు. పోనీ, అక్కడైనా ఉన్నాడా అంటే అదీ లేదు. ఆ అసాధ్యుడు జయసింగు ప్రలోభాలకి లొంగిపోయి మళ్ళీ మొగల్ సేనలోకి చిన్నమున్సబ్‌దారుగచేరాడు."

"పాపం ! శివాజీ మహారాజు మనస్సును నేతాజీ సంగతి బాగా కలత పెడుతున్నట్లుంది."

"అదిసరే. ఇంతకీ ఈ రోజు దర్బారు ఉద్దేశ్యం ఏమిటో !?"

"నలుగురూ నాలుగు సిధాలుగా చెప్పుకుంటున్నారు. జయసింగు ఒత్తిడి మీద శివాజీ మహారాజుగారు ఆగ్రావెళ్ళి ఔరంగజేబ్ పాదుషావారి దర్శనం చెయ్యబోతున్నారని వినికిడి."

"బాప్రే ! ఔరంగజేబ్ దగ్గరకే ! ఆ నరరూప రాక్షసుడి నోటజిక్కితే ఇంకేమైనా ఉందీ ! వాడు సొంత తండ్రినే చెరసాలలో ఉంచి మాడ్చి మాడ్చి చంపాడు. అన్నదమ్ముల్నీ, వాళ్ళపిల్లల్నీ వెదికి వెదికి చంపాడు. అలాంటి కసాయివాడి చేతజిక్కితే ఇంకేమైనా ఉందీ !"

"మరేం భయంలేదోయ్ ! మీ ప్రాణాలకు నా ప్రాణం అడ్డువేస్తానని జయసింగు దేవతలందరి మీద ప్రమాణం చేశాట్ట ! ఒక్కసారి పాదుషావారి దర్శనం చేస్తే మున్ముందు మన రాజుగారికి ప్రయోజనం ఉంటుందని ఆ రసపుత్రుడి ఉద్దేశం. రసపుత్రుల మాటలు మనం నమ్మవచ్చు. మాటకోసం ప్రాణాలు ధారపోస్తారు వాళ్ళు."

"ఏమ్మాటో ఏమో ! నామటుకు నాకు సుతరామూ ఇష్టంలేదు." ఆమాట కొస్తే ఎవరికిష్టం ఉంది గనక ? అందుకే ఇన్నాళ్ళు తాత్సారం చేశారు శివప్రభువులవారు. భవానీమాత అనుమతి అనుగ్రహించిందట !"

"భవానీమాత అనుగ్రహిస్తే ఇక అనుమానం దేనికి ? ఎన్నికష్టాలైనా కష్టాలైనా కొట్టుకొచ్చేస్తారు."

[ఇంకావుంది]

మహాత్మా గాంధీజీ-ఆంధ్రకేసరి ప్రకాశం!

పరిచయం

వారి మార్గంలో అసమాన ప్రజ్ఞాధురీణులెందరో గాంధీజీ శిష్యులుగా దేశమంతటా ఉండినారు. రాజాజీ, రాజేంద్రబాబు, సరోజినీ నాయుడు, సుశీలానయ్యర్, ప్రకాశం వీరంతా ఎంత వైవిధ్యం కలవారు.

ఆంధ్రకేసరి ప్రకాశం (1872—1957) మహాత్మా గాంధీజీ (1869 1948) లకు వయస్సులో అట్టే తేడాలేదు. ఇరువురూ ఇంగ్లండులో బారిష్టరు చదివినవారే !

గత శతాబ్ది ఆఖరున దక్షిణాఫ్రికాలో గాంధీజీ, 1907 వంద త్సరములో మద్రాసు నగరంలో ప్రకాశం న్యాయవాది వృత్తిని చేపట్టినారు.

ఇరువురూ రాజకీయాలలో ప్రవేశించిన విధం ఒకటిగానే ఉండిగూడా. జీవితం వాలాసానికి, వ్యక్తిగత ప్రయోజనానికి ఉద్దేశించినది కాదని వారి మతం ఆదర్శానికి, దేశానికి, తామనుకున్న లక్ష్య సాధనకు అంకితం కావడమే, వారికి చేతనయింది, వారు చేసిందీను.

1912 సంవత్సరములో గాంధీజీని ఇంగ్లాండులో ప్రకాశం యధాలాపంగా కలసుకున్నారేగాని పెద్దగా ప్రభావితం కాలేదు. కాని జాతీయోద్యమంలో మోహన్‌దాస్‌కరంచంద్ గాంధి "మహాత్ముడుగా" రూపుదాలున్నున్నట్లు, కోట్లాది ప్రజలు ఆయన నత్యాగ్రహ పద్ధతి పట్ల ఆకర్షితులవుతున్నట్లు ప్రకాశం గుర్తించ గలిగాడు.

1920 డిశంబరులో నాగపూరు కాంగ్రెసు మహాసభలో అసహాయోద్యమానికి గాంధిజీ పిలుపునిచ్చారు. పాటశాలలు, కోర్టులు, విదేశీవస్త్రాలు బహిష్కరణకు ఆదేశించినారు. అప్పటిలో న్యాయవాది వృత్తిలో ప్రకాశంగారి ఆర్జన శిఖరాగ్రాన ఉన్నది. కాని తన నిర్ణయం ప్రకటించి పూర్తికాలం రాజకీయాలలో నిమగ్నం కావడానికి ఆయనకు ఎంతో వ్యవధి అవసరం లేకపోయింది.

1921—22 సంవత్సరాలలో అత్యంత ఉత్సాహంతో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవిని చేపట్టిన ప్రకాశం చిరకాలం ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేశారు. స్వాతంత్ర్య సాధనకు నిర్జీతమైన జాతీయ పత్రిక తక్షణం వెలక్కొల్పాలని ప్రకాశం నిర్ణయించారు.

1921 సంవత్సరం అక్టోబరులో మద్రాసునుండి 'స్వరాజ్య' ఆంగ్ల దిన పత్రిక వెలువరించినారు.

గాంధిజీ గ్రంతుకగా ఎన్నబడిన స్వరాజ్య ప్రభుత్వ తప్పిదాలను దుయ్యబట్టటమే గాక ప్రతిభావంతులైన పత్రికా రచయితలుగా శ్రీయుతులు భాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య (సింధ్ అబ్జర్వర్లు) కోటం రాజ రామారావు (మేనల్ హెరాల్డు) బి. వి. కృపానిధి, కోలవెన్ను రామకోటేశ్వరరావు (త్రివేణి) మొదలైన వారిని తీర్చిదిద్దింది.

జాతీయ దృక్పథంతో ప్రభుత్వాన్ని ఎదుర్కొనడంలో 'స్వరాజ్య'కు మలి కటి పాటిలేదు. మద్రాసు ప్రభుత్వం 'స్వరాజ్య'ను బ్లాకు లిస్టు'లో చేర్చింది. ఆ సమయంలోనే గాంధిజీ మద్రాసు రావడం తటస్థించింది. ఆయన క్లుప్తంగా ఇలా ప్రకటించినారు.

"నిరంకుశ ప్రభుత్వంలో నేరానికి హద్దులులేవు. దారిద్ర్యమే నక్కని యోగ్యత. ఇలాంటి ప్రభుత్వం చర్యలకు ఎల్లవేళలా మందహాసంతో స్వాగతం చెప్పవలసి ఉంది. ప్రజాసేవ చేసిన స్వరాజ్యకు లభించే బహుమతి ఇలాంటిదే ! మద్రాసు ప్రభుత్వంలో బ్లాకులిస్టుకు గురియైన తొలి పత్రిక 'స్వరాజ్య' ప్రకాశంగారివి ఈ సందర్భంగా అభినందిస్తున్నాను"

చరిత్ర క్షుణ్ణంగా ఆకలింపు చేసుకున్న ప్రకాశంగారికి ప్రాచీన భారతంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రశంసించినారు. ఈ విషయమైన మెట్‌కాఫ్‌దొర రచనలను ఉటంకిస్తూ పదవ శతాబ్దినాటి "ఉత్తర మేరూరు" శాసనంలో బహిర్గతమైన ప్రజలఆత్మ విశ్వాసాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు.

భారత దేశంలో భూ సంస్కరణోద్యమానికి ప్రకాశం 1937—39లో రూపొందిన బ్రహత్తర జమీందారీ రద్దు రద్దు బిల్లు మార్గదర్శి. అలాగే వారి పిర్కా అభివృద్ధి ప్రణాళికలు భాది పరిశ్రమ, ఉత్పత్తి—వినిమయదార్ల సంఘాలు, అస్పృశ్యతా నివారణ చేసిన విద్య మొదలగునవన్నీ.

ప్రకాశం ఆదర్శ గ్రామాన్ని కాంక్షిస్తే గాంధిజీ నిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇచ్చినారు. గాంధికి యంత్రాల వాడకం అడ్డంగా కన్పిస్తే సామాన్య మానవుడికి సాయపడ్డానికి ఉపకరిస్తే యంత్రాలు, ఆధునిక పరికరాలు స్వీకరించడానికి ప్రకాశంగారు సిద్ధమే !

గాంధిజీ ఆశయం రామరాజ్యం కాగా, స్వయం పోషక స్వయం పాలక గ్రామీణ వ్యవస్థ ప్రకాశంగారి లక్ష్యం.

గాంధిజీ శిష్యుడుగా ప్రకాశం ఎన్నో బాధలకు గురి కావలసి వచ్చినది. గాంధిజీ విధానానికి అనుగుణంగా స్వరాజ్య పత్రిక ఖాదీఉత్పత్తి నిర్మాణ కార్యక్రమంలో పార్టీ నిర్వహణలో తన సర్వస్వం అర్పించాడు ప్రకాశం.

ఒంగోలులోని తమ స్వంత గృహంలో 1920—21 లో వృత్తి విద్యాపాటశాల నిర్వరచినారు. దేవరం పాడులోని తన కుటీరాన్ని ఉప్పు సత్యాగ్రహ సమరంలో వాడుకొమ్మని సత్యాగ్రహులకు ఇచ్చినారు.

అఖిలభారత చరఖా సంఘంవారికి తాను జమీను ఉండి గురవారెడ్డి పాలెం ఖాది కేంద్ర నిర్వహణకు రుణం మంజూరు చేయించినారు. ఆ కేంద్రం తిరిగి బాకీ చెల్లించ లేకపోతే తమ జేబునుండి చెల్లించాలని మహాత్మాగాంధి ఒత్తిడిచేసినారు.

ఈ వివాదం మిక్కిలి బాధాకర పరిస్థితులలో ముగిసింది.

1946—47 సంవత్సరంలో మద్రాసు రాష్ట్ర ప్రధానిగా పోటీకి నిలచిన ప్రకాశంగారికి కాంగ్రెసు హైకమాండ్ (గాంధిజీతో సహా) నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొనాల్సి వచ్చింది.

ప్రకాశంగారిని ఏడిచివస్తే తమకే ముఖ్యమంత్రి ఇస్తామన్నా, ప్రజలో జానికి లొంగక ప్రకాశంగారినే సమర్థించిన శ్రీ వి. వి. గిరి స్మరణీయుడు. గాంధిజీని ఎదిరించిన ప్రముఖులు నారిమన్, ఖరే, సుభాష్ చంద్రబోసులు రాజకీయంగా విపరీతమైన దెబ్బతినిపోగా, ఆంధ్రకేసరి తనస్థానం నిలదొక్కుకోగలిగారు.

1945—46 లో విచిత్రం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమం సంపూర్ణంగా నిర్వహించబడి 3 సంవత్సరముల శిక్ష ముగిసిన పిమ్మట విడుదల కాబడిన ప్రకాశాన్ని దుర్భర దారిద్ర్యం చుట్టముట్టింది. తన ఉచ్చ దశలో లక్షలు అర్జించినారు. ప్రజాసేవలో వాటిని ఖర్చుచేసినారు.

ఈనాడు నిలువనీడ, తిండీ, బట్టలేని వాడైనాడు. కృతజ్ఞతాబద్ధులైన ఆంధ్రప్రజానీకం నిధివసూలు చేసి ప్రకాశం ఇష్టం వచ్చినట్లు వినియోగించుకోమన్నారు. ప్రకాశంఅదే విధంగా చేసినారు. కొందరు ప్రబుద్ధులు గాంధిజీకి చాడీలు చెప్పగా ప్రజల నిధులాలు స్వంతానికి వాడుకోవడం సత్సంప్రదాయం కాదంటూ గాంధిజీ 1946 ఏప్రిల్ 3 న ఒక లేఖ వ్రాసినారు. ప్రకాశం ఏప్రిల్ 9 న గాంధిజీకి ఈ విధంగా సమాధానం ఇచ్చినారు.

"మానవులకు, పితృదేవులకు, ఋషులకు నా ఋణం చెల్లించుకుంటూ నేను స్వేచ్ఛగా ఉంటానని భావిస్తున్నాను. నన్ను జాతిలో ఒక్కణ్ణిగా భావిస్తున్నారు. నాకెలాంటి సొమ్ము అవసరం లేదు. నేను సొమ్ము అర్జించడంలేదు. నిల్వచేయడంలేదు. నాకు కావలసిన కొద్దిఅవసరాలతీరిన పిమ్మట కాలక్రమేణా అది జాతికి చెందుతుంది".

ప్రకాశం చనిపోయి 20—5—82 నాటికి ఇరవై ఐదేళ్ళు. బీదరికాన్ని, బ్రిటిషు దూసాకులను, రాజకీయ నోటమిని నిర్భీతిగా ఎదుర్కొని, తనశక్తి వంచన లేకుండా దేశసేవచేసి, తనే ప్రజ, ప్రజలే తనుగా బ్రతికినవాడు ఆ మహనీయుడు.

— రావినూతల శ్రీరాములు

సౌజన్యమూర్తి, కళాతపస్వి డా॥ కొర్రపాటి

రచనకంటే రచయిత ఎంతో ఉన్నతుడు. ఈ సంగతి అక్షరాలా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు గారికి వర్తిస్తుంది. ఆయన రచనలు ఎంత ఉదాత్తమైనవో, వ్యక్తిగా ఆయన అంతకంటే మహోదాత్తుడు. తెలుగు కోపం, బంగారు పంకెళ్ళు, గుడ్డిలోకం,

తెరకో తెర, కమల, విజయపాలు, పెండింగ్ ఫైల్, యధాప్రజా, తస్మాత్‌జాగ్రత్త, కక్ష, అన్నమాచార్యులు, కొత్త చిగురు వంటి 118 నాటికలూ, లంబాడోళ్ళ రాందాసు, బోధిశ్రీ, అమృతమధనం, లకుమాదేవి, వేగుచుక్క, కర్పూర వసంతరాయలు వంటి 10, 15 నవలలూ ఆయన రాశారు. వీటి అన్నింటిలోనూ, కథా కథన వైచిత్రి, ఇతివృత్తంలో నవ్యత సంఘటనలో బలం, పాత్రచిత్రణలో వైవిధ్యం, సంభాషణా నిర్వహణలో చమత్కారం, కథా నిర్మాణంలో సామర్థ్యం, నాటకీయతో నేర్పరితనం, శైలిలో మాధుర్యం పుష్కలంగా ఉన్నాయి.

డబ్బుకి ప్రాధాన్యం ఇవ్వకుండా వైద్యం కూడా అలాగే చేస్తారు. రోగినిదానంలోనూ, సరియైన మందు ఇవ్వడంలోనూ బాటన్ చుట్టువట్లు ఆయన కెంతో పేరు. వైద్య వృత్తిని ధనార్జనకి కాకుండా ప్రజాసేవకై మీదుకట్టిన ఆదర్శ వైద్య ఖిభామణి.

ఆంధ్రలోనే కాదు, ప్రవాసాంధ్రలో కూడా ఆయనకి గల స్నేహ సంపద గొప్పది.

రచయితగా నాటక కర్తగా శ్రీ గంగాధరరావుగారికి సమకాలీన సాహితీ చరిత్రలో సముచిత స్థానం ఉంది. పౌరాణిక నాటకాలు తెలుగు నాటకరంగాన్ని పరిపాలిస్తూన్న రోజుల్లో ప్రజల దృష్టని సాంఘిక నాటకాలవైపు మళ్ళించిన నాటక రచయితలు. తెలుగులో ఏ ముగ్గురో నలుగురో ఉన్నారు. వారిలో డాక్టర్ కొర్రపాటి ఒకరు. స్త్రీ పాత్రలు లేకుండా ప్రదర్శనా సౌలభ్యం ఉండే నాటకాలు వ్రాశారు. ఆయన తెలుగు నాటకంలో అతి సీరియస్‌గా ఉండే దోరణిని అరికట్టి, సంభాషణలో, సన్నివేశంలో కించిత్ హాస్యాన్ని జొడించి అటు ప్రేక్షకులలో నాటకాలపట్ల ఆసక్తిని రేకెత్తించారు. అనుగుణంగానే సాగాయి ఆయన రచనలన్నీ. డాక్టరుగారి 118 రూపకాలు ప్రదర్శనా విజయాన్ని సాధించాయి. వందలాది ప్రదర్శనలు నోచుకున్నాయి. ఎందరో నాటక రచయితలకి మార్గ దర్శకాలయ్యాయి.

ఆయన ఎంత వుత్తమ రచయితో అంతటి ఉత్తమదర్శకుడు. ప్రయోక్తగా ఆయనకి తెలుగునాట మంచి పేరు ఉంది. దీర్ఘ దక్షతే ఆయనవిజయానికీ, ఎన్నో బహుమతులు పొందడానికీ కారణం. రంగస్థలం మైళుకువులు తెలిసిన దిట్ట. సాహిత్యంఆయన శ్వాస. సౌజన్యం ఆయన మనస్సు.

— పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి.

దినఫలం

20-5-1982 గురువారం
శక సం. 1904 వైశాఖం- 30

* మేషం : సులువుగా, సక్రమంగా ఒడిదుడుకులులేకుండా జరిగిపోతుంది. అనుకొన్న ఒకానొకవ్యవహారం ఎదురు తిరుగుతుంది. ఎలాగైనా శ్రమకరమే.
* వృషభం : ఉత్తమ ఫలప్రదాయకదినం. ఆశించినవ్యవహారం అలాగే జరిగిపోతుంది. అందవలసినడబ్బు సమయానికి అందటంచేత అవసరాలు తీరుతాయి.
* మిథునం : 'అనుకొనేది ఒకటి అయ్యేదొకటి'. అన్ని వ్యవహారాలలో వెనుకముందులు ఆలోచింపదగినదినం విజృంభించి శ్రమపడటం అవసరమే.
* కర్కాటకం : బంధువులు యింటికి రానున్నారు. ఏదో వ్యవహారాన్ని గూర్చి బహు లాభదాయకమైన దానిని గూర్చి విశదంగా చర్చింపనున్నారు. ధనలబ్ధి గల దినం.
* సింహం : 'సులువుగా అనుకొన్న వ్యవహారం జరిగిపోతుంది' అని ఆశింపరాదని మీరే గ్రహిస్తారు. ధనలబ్ధికి. సభాగౌరవానికి అనుకూలదినం.
* కన్య : మీసొంత వ్యవహారాలను గూర్చి ఎంతో జాగరూకత వహించటం న్యాయం. ఎవోయిబ్బందులు ఎదురు కానున్నదినం. ఆరోగ్యలోపం లేని దినం, గ్రహించాలి.
* తుల : అనారోగ్య సూచన లుంటాయి. వయసుమీరినవారు చాల జాగ్రత్త వహించవలసినదినం. నూతనఉద్యోగ ప్రయత్నాలకు అనుకూలదినంగాదు.
* వృశ్చికం : మాటకువిలువ పెరుగుతుంది. అన్నివిధాలా మేలైనదినంగా, లాభప్రదాయకంగా గౌరవప్రదాయకదినంగా గ్రహింపనున్నారు.
* ధనుస్సు : క్రమంగా జరుపుకొనిపోయే మీ కార్యక్రమాలకి అనుకోకుండా అంతరాయం ఏర్పడుతుంది. ఆశించినఉద్యోగం కోసం అందకపోవటం కూడా గ్రహిస్తారు.
* మకరం : మిత్రులను అతిగా నమ్మటం అలవాటుగల మీకు యిబ్బందులు ఎదురవుతాయి. ఆలోచనాపరిజ్ఞానం రాకపోవటంలో చికాకులుబయల్దేరుతాయి.
* కుంభం : మీమీద ఆశలుపెట్టుకొన్నవారు ఈదినం మేలుపొందనున్నారు. వారికై శ్రమించవలసినదినం. వస్తువులు ఏవో నూతనంగా కొనుగోలు చేయనున్నదినం.
* మీనం : రాజకీయంగా కొందరకు లావాదేవీలలో కొందరకు, లాభించే మార్గంఉన్నది. డబ్బుఎలాగైనా అందుతుంది. అవసరాలుతీరతాయి. బాగా శ్రమించవలసినదినమే. అంతకు అంత మేలుంటుంది.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

5 వ సర్గ

కదావిక్షోభ్య రక్షోసి సా
విధూయోత్ప తిష్యతి
విధాయ జలదా న్నీలాన్
శశిలేఖా శరత్సీవ 17

నీలిమబ్బుల నెగద్రోసి చంద్రరేఖ

యుద్ధకాండ

యామిజోల పద్మనాభస్వామి

వెలువలకువచ్చినట్లు దరిజేరదానిరాక్షస గజాన్ని ఎగద్రోసి అమె ఎప్పుడు నా చేతుల్లో వాలుతుందో,

స్వభావ తనుకామానం
శోకేనాన శనేన చ
భూయ స్తనుతరా సీతా
దేశకాల విపర్యయాత్ 18

స్వభావతః తన్వి(నూత్కొంగి) ఇప్పుడు నిద్రాహారాలులేక, అంతులేని చింత అలముకుని దేశకాల వ్యత్యాసముతో నాసీత ఇంకా కృశించిపోయిఉంటుంది.

కదాను రాక్షసేంద్రస్య
నిధామోరసి సాయకాన్
సీతాంప్రత్యా హరిష్యామి
శోకముత్సృజ్య మానసమ్ 19

ఆ రాక్షసుడిగుండె త్రివడాణాలతో ఎప్పుడు చీలుస్తానో మనస్సును మండబెట్టుతూన్న దుఃఖాన్ని విదిచి నా సీతను ఎప్పుడు లీసుకునివస్తానో ?

(సశేషం)

వార్తాకదంబం

పుంగనూరు తాలూకా విభజనకు అభ్యర్థన

హైదరాబాద్, మే 19 : పుంగనూరు తాలూకాను రెండు తాలూకాలుగా విభజించాలని కోరుతూ రాయలసీమ షెడ్యూలు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతుల అర్థికాభివృద్ధి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ టి. వి. సర్దార్ పోతన ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. పుంగనూరు తాలూకాలో పుంగనూరు, వాడేపల్లి మండలాలు ఉన్నాయని, ఈ తాలూకా జనాభా 5 లక్షలని అయన పేర్కొన్నారు. పూర్వపు ప్రభుత్వం మదనపల్లి, వాయల్పాడు తాలూకాలను ఏర్పాటుచేసిందన్నారు. పుంగనూరు తాలూకాను రెండు తాలూకాలుగా విభజించి పుంగనూరు, వాడపల్లి తాలూకాలుగా పేరు పెట్టాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పరంజ్యోతి మహిళామండలి

గుత్తి, మే 19 పామిడి గ్రామంలోని పరంజ్యోతి మహిళా మండలి ఇటీవల సమావేశమై గత ఏడాది జమ, ఖర్చులను, ఈఏడాది ఆదాయ వ్యయ పట్టీను ఆమోదించింది. మండలి తరపున అప్పడాలు, వక్కపొడి పరిశ్రమ ప్రారంభించాలని, మండలికి స్వంత భవనం నిర్మించాలని, కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించాలని ఈ సమావేశంలో సభ్యులు ఆమోదించారు. మండలికి చెందిన 30 మంది మహిళలు అనంత గ్రామీణ బ్యాంకులో పొదుపు ఖాతాలు ప్రారంభించారు.

రామరాజపల్లెలో మహిళా మండలి నెలకొల్పిన కుట్టు శిక్షణాకేంద్రాన్నిసమితి అధ్యక్షుడు శ్రీ జడ్. పీరారెడ్డి ప్రారంభించారు. మహిళల బాధ్యతలను గురించి బి. డి. వో శ్రీ రంగనాథన్ మాట్లాడారు. (కం)

బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్స్

హిందూపురం, మే 19 : అనంతపురం జిల్లా హిందూపురంలో ఈ నెల 22 నుండి 24 వరకు తాలూకా స్థాయి షటిల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ స్థానిక జేసీస్ ఆధ్వర్యాన సత్యనారాయణపేటలోని ఆరోన్ క్లబ్ ఫీల్డ్‌లో జరుగుతాయి.

ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొను క్రీడాకారులు, క్రీడాకారులసంఘములు స్రాబెక్టు చైర్మన్, సర్వశ్రీ జేసీస్, సి.ఎన్.శ్రీనివాసులు, ఎన్. బి. శ్రీనివాసమూర్తికి ఎంట్రీలను పంపవచ్చును.

కడప సినీ ఉద్యోగుల యూనియన్

కడప, మే 19 : పట్టణంలోని సినీ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన ఐ ఎన్ టి యు సి జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ షెక్ హుస్సేన్ ప్రసంగిస్తూ సినీ కార్మికుల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక చట్టాలు చేసింది, కాని వాటిని యజమానులు అమలు పరచక పోవడంవల్ల కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యజమానులు కనీసవేతనాల చట్టాన్ని అమలు పరచక పోవడాన్ని ఆయన విమర్శించారు.

సినిమా కార్మికులందరూ సంఘటితులై అటు ప్రభుత్వంతోను, ఇటుయాజమాన్యంతో పోరాటం జరిపితే తప్ప వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించబడవన్నారు.

యిబాబా మూవీలాండ్ కార్మికులు 20 మందిని అకస్మాత్తుగా ఉద్యోగంలో నుండి తొలగించడం చాలా బాధాకరమైన విషయమని కార్మిక నాయకుడు శ్రీ ఎం. రుద్రమూర్తి అన్నారు. వారి సమస్యల పరిష్కారానికై జిల్లాలోని కార్మిక సంఘాలన్నీ సహకారం అందజేయవలసినదిగాఆయన కోరారు.

ఈ క్రిందివారు నూతనకార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు : శ్రీ షేక్‌హుస్సేన్, ఉపాధ్యక్షులు: శ్రీ పి. డబ్ల్యు. జోసన్, శ్రీ ఎం. కిరణ్‌మూర్తి, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. రుద్రమూర్తి, సహాయకార్యదర్శులు: శ్రీభాషా సాహెబ్, శ్రీ వి. ఎస్. రాజు, కోశాధికారి : శ్రీ ఎస్. అమీర్‌బాషా, మరో 10 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

జయధీర్ తిరుమలరావుకి నూతలపాటి అవార్డు

ఈ సంవత్సరం చిత్తూరు గంగాధరం సాహితీ కుటుంబంవారు నిర్వహించిన కవితా గ్రంథాల పోటీలో శ్రీ జయదీర్ తిరుమలరావు రచించిన "అరణ్య నేత్రం కావ్యం నూతలపాటి సాహితీ సత్కారానికి యోగ్యమైనదిగా నిర్ణయించారు. పోటీకివచ్చిన కావ్యాలను పరిశీలించి ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలు శ్రీ కె. రామమోహనరావు, శ్రీ టి. ఎల్. కాంతారావు, డాక్టర్ జి. నాగేశ్వరరావు, మే 29వ తేదీ చిత్తూరులో జరిగే శ్రీ నూతలపాటి గంగాధరం ఏడవ వర్ధంతి సభలో బహుమతి గ్రహీతకు రు 1,116 అవార్డు ప్రదానం చేస్తారు.

మహాసభ

మచిలీపట్నం, మే 19: రాష్ట్ర పాటశాల విద్యాశాఖ అటెండర్లు, కంటిన్‌జెన్స్ ఉద్యోగుల మహాసభలు ఈనెల 8, 9 తేదీదిలలో ఇక్కడ జరిగినాయి.

శ్రీయుతులు పి. లక్ష్మీ నారాయణ, అధ్యక్షుడిగా, నరసింహులు, కె. ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా, వి. గోవిందరావు ప్రధాన కార్యదర్శిగా, వి. శ్రీరాములు, జి. నారాయణ సంయుక్త కార్యదర్శులుగా, కే. శివరాములు కోశాధికారిగా ఎన్నుకొన్నారు. (హి.స.)

కురుబ మహాసభ

కదిరి తాలూకా కురుబ సంఘము డాక్టరు ఎం. నాగరాజు అధ్యక్షతన సమావేశమై క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీభవనం వెంకట్రామ్‌ని, గనుల శాఖామంత్రి శ్రీ అగిశం వీరప్పని, మాజీ మంత్రులు కె. బి. నరసప్ప, ఎన్. నరసప్పలను పార్లమెంట్ కార్యదర్శి ఎం. ఎల్. ఎ. శ్రీ బి. కృష్ణను

నేడే బ్రహ్మాండమైన విడుదల!

రంగూన్ రాజా (5067)
NagaLaxmi Release Phone 65402

పద్మావతి 35 ఎంఎం
బాచుగూడ
శోభన
దిలాసుఖనగర్
రేపటి నుండి లభనారం నిరకు రోజూ
4 ఆటలు: 12.00 3.00 600 9.00

నేడు 70 ఎం ఎం
&
చిత్రాలయ
రోజూ ఉ. 11.30 గంటలకు ఒక ఆట

— సంక్రీమ్ ఎంటర్ప్రైజెస్ రిలీజ్

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

రేపటి నుండి 23వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు
11—00, 2—30, 6—00, 9—00

కవ్వించి నవ్వించే కమనీయ చిత్రం!

కలహాల కాపురం

సుదర్శన్ 35 ఎంఎం
ఎ/సి—హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్
ఉ. 11.00 2.00 6 00 9.00
శీష్ మహల్ అమీర్‌పేట
ఉ. 11.30 2.30 6.30 9.30

వెంకటేశ్వర కరీంనగర్
అశోక్ ఎ/సి—వరంగల్
సీతారామ ఎ/సి—వరంగల్
నర్తకి ఖమ్మం

సుమధుర సంగీతం

నాలుగు స్తంభాలాట (A)

"భారతి" చదవండి

ఇప్పుడు మిస్ కావద్దు! తర్వాత నొచ్చుకోవద్దు! చిత్రం యువతరానికి అల్లారు ముద్దు!
THE BIGGEST CRIME THRILLER ON EARTH!
టిక్ టిక్ టిక్ (A)

నేడే గొప్ప ప్రారంభం!
సంతోష్ 70 ఎంఎంలో
నల్లగుండ్లపల్లి బాలు అంటే
సహజ కృత్యాల గల చిత్రం.
మ. 3.30 6.30 9.30

THE ADVENTURE CONTINUES
SUPERMAN II
Distributed by Warner Bros. A Warner Communications Company

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

వికలాంగుల నిరుద్యోగ భృతి ఏమయింది?

నల్లగొండ, మే 19:

అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరమైన 1981 అక్టోబరు 2 నుండి వికలాంగులైన నిరుద్యోగులకు ప్రతినెలా 30 నిరుద్యోగభృతి చెల్లిస్తామని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రకటించారు. కాని ఇప్పటివరకు ప్రభుత్వం వికలాంగులకు ఎట్టి భృతిని మంజూరు చేయలేదని ముఖ్యమంత్రుల ప్రకటన నిరుద్యోగ వికలాంగులపై నీటి మూటయేనా? అ. నల్లగొండ పట్టణ వికలాంగుల సంఘ కార్యదర్శి శ్రీ ఎ. పురుషోత్తంరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వికలాంగుల ప్రస్తావన లేవదంలేదు. బహుశా వారు అనేక కార్యక్రమాలలో తీరిక లేకుండా వుండవచ్చు. కాని వికలాంగుల మరువరాదని, జులై 1982 నుండి వికలాంగుల నిరుద్యోగ భృతి యివ్వనిచో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల ఆందోళన చేపడతారని శ్రీ పురుషోత్తంరావు హెచ్చరించారు. (వి)

లీజుకు యివ్వబడును

నెల్లూరు జిల్లా - వెంకటగిరి సహకార మార్కెటింగ్ సొసైటి రైసుమిల్లు 1గంటకు 1 టన్ను తెపాసిటి, 500 టన్నులు గోడౌనును కలిపి 'లీజుకు' ఇచ్చుటకు పాలకవర్గము తీర్మానించడమైనది. 'లీజు' తీసుకొనువారు సంఘ కార్యదర్శిని సంప్రదించవచ్చునని తెలియజేయడమైనది.

పాలకవర్గ అనుమతిన,
వి. శ్రీనివాసులురెడ్డి,
కార్యదర్శి.

వెంకటగిరి,
10-5-82

ప్రాణ సఖి
ప్రేమ సతి సదుపు
ప్రేమ మూర్తి
ఆద్యంతమూ
కథ ఆసక్తికరము!

5 కేంద్రం

శ్రీలక్ష్మీ ఫిల్మ్స్ వారి
ప్రేమ మూర్తులు

శ్రీతక్కళి పద్మనాభం ఎ.కోదండరామిరెడ్డి
బళ్ళారి మిద్దేశామారావు

లక్ష్మీ శ్రీ లక్ష్మీ చిత్ర
త్వరలో విడుదల

SREE PUBS • Madras

ప్రకాశం ఆశయాలకు అనుగుణంగా...

టంగుటూరి ప్రకాశం పేరు వినగానే ప్రతి తెలుగు హృదయం కృతజ్ఞతా భావంతో ఉప్పొంగుతుంది. ఆయన ప్రజల మనిషి. మాతృ భూమి కోసం ఆయన తన సర్వస్వాన్ని ధార పోయడం ద్వారా ప్రజల మనస్సులపై చెరగని ముద్ర వేశారు.

ప్రకాశం దేశ రాజకీయ రంగంలో సాటి లేని మేటి నాయకులుగా, మధ్యందిన సూర్యుడుగా ప్రకాశించాడు. బ్రిటిష్ వారి తుపాకులకు సాహసంతో ఎదురొడ్డి నిలిచాడు. ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్నాడు.

ఆంధ్ర కేసరి జీవితమంతా నిర్మాణ కార్యక్రమాలతో, సాహస కృత్యాలతో ప్రభవిల్లింది. ఆయన రూపొందించిన ఫిర్కా అభివృద్ధి పథకం, జమీందారీ రద్దు పథకం, పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధికి నాంది పలికాయి

ఆపదలోను, సంక్షోభంలోను చెక్కు చెదరని దీశాలి ప్రకాశం. ఆయన కడ వరకు తను నమ్మిన ఆదర్శాలకు కట్టుబడిన వాడు.

తెలుగువారి హృదయాలలోను, అనేక మంది భారతీయుల హృదయాలలోనూ ప్రకాశం కలకాలం నిల్చి ఉంటాడు.

ఈ ప్రముఖ దేశ భక్తుని 25 వ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ యీ మహనీయుని ఆశయ సాధన కోసం తనను తాను పునరంకితం చేసుకుంటున్నది.

గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం

ఆంధ్ర కేసరి అభిలషించిన గ్రామాభ్యుదయ పథకాలకు ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతయిస్తున్నది.

మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ఉద్దేశించిన 20 అంశాల కార్యక్రమం మన రాష్ట్రంలో ఎంతో చురుగ్గా అమలు జరుగుతున్నది.

అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పథకాల్లో ప్రజలు పాల్గొనే విధంగా పంచాయతీరాజ్ సంస్థలను చైతన్యవంతం చేయడం జరిగింది. కొత్తగా పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన వారికి ఉపయోగపడేందుకుగాను శిక్షణా కార్యక్రమం చేపట్టబడింది,

ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల్లో గ్రామీణ మంచినీటి సరఫరా కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యం యిచ్చారు. మంచినీటికి ఎద్దడిగా వున్న 1960 గ్రామాలకు ప్రధానంగా వర్తించే విధంగా సత్వర గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలను చేపట్టే నిమిత్తం రూ. 30 కోట్లు కేటాయింపు జరిగింది. అంతేగాక పనిచేయని 406 రక్షిత మంచి నీటి సరఫరా పథకాలను పునరుద్ధరించి అమలు జరిపించడానికి రు. 1.7 కోట్లు కూడా కేటాయించారు. మంచినీటి ఎద్దడి వున్న గ్రామాల్లో మంచినీటి సరఫరా పథకాలను గురించి పరిశీలించి నివేదికలను సమర్పించే నిమిత్తం యిటీవల కమీషనర్లను పంపాలని కూడా నిశ్చయించడం జరిగింది.

28,000 ఎకరాలకు సాగు నీరు అందించే నిమిత్తం రూ. 750 లక్షల ఖర్చుతో తుంగభద్రా నదిపై 17 ఎత్తిపోత పథకాలను రాష్ట్ర సేద్యపు నీటి అభివృద్ధి సంస్థ చేపట్టబోతున్నది. ఇటీవలే అదోని తాలూకాలో మాధవరం బేలన్సింగ్ రిజర్వాయరుకు ప్రారంభోత్సవం జరిగింది.

నిరుపయోగంగా వున్న అన్ని ఎత్తిపోత పథకాలను ప్రభుత్వమే చేపట్టి అమలు పరచడంతో పాటు, నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలవలపై ఎత్తిపోత పథకాలను ప్రోత్సాహించాలని ప్రభుత్వం భావించడం జరిగింది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

గ్రామీణ విద్యుదీకరణ అనేది మరొక ముఖ్యమైన అంశం. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో లోతట్టు గ్రామాలకు గిరిజన గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించడానికి నిధుల్ని కేటాయించారు. వరంగల్లు లోనూ, వర్ధన్నపేటలోనూ రెండు గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘాల్ని మంజూరు చేశారు. వీటితో యీ మాదిరి గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘాల సంఖ్య మన రాష్ట్రంలో 10కి చేరుకుంది.

మొత్తం రూ. 12 కొట్ల ఖర్చుతో అన్ని సమితుల్లోనూ గ్రామీణ పారిశ్రామిక సముదాయాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఉపాధి కల్పనా పథకాలను రూపొందించడానికిగాను అన్ని జిల్లాల్లోనూ జిల్లాశ్రామికశక్తిప్రణాళిక,ఉపాధికల్పనామండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లోని యువకులకు ఉపాధి కల్పించే పథకాలను రూపొందించడానికి వీలుగా రు. 30 కోట్లతో రివాల్వింగ్ ఫండ్‌ను ఒకదానిని ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. కొన్ని జిల్లాలలో యిప్పటికే ఉపాధి హామీ పథకం అమలులో ఉంది.

బలహీన వర్గాలవారికోసం ఈ ఏడాది 2 లక్షల ఇళ్ళను నిర్మించే పనిని చేపట్టాలని, ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని ఉద్దేశించారు.

గ్రామాల్లో నిత్యావసర వస్తువుల సరఫరాకు సంబంధించిన పథకం మార్చి 26 ఉగాదినాడు ప్రారంభించబడింది. నిత్యావసర సరకుల పంపిణీ సక్రమంగా కొనసాగేట్టు చూడడానికి గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకై ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రామీణాభ్యుదయానికి మరింత ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది.

డైరెక్టర్, సమాచార, పౌర సంబంధ శాఖ,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాదు.